Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

గురువారం, జూన్ 5, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బీసీసీఐకి కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా



ముంబై జూన్ 4, (వాయిస్ టుడే)

త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఆయన ఎవరో కాదు.. బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నాయకత్వ మార్పుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా పేరు తెరపైకి వచ్చింది. అనుభవజ్ఞుడైన రాజకీయ వ్యూహకర్త,

(మిగతా 2వ పేజీలో)



## రాజీవ్ యువవికాస్ పథకం మరింత ఆలస్యం

హైదరాబాద్, జూన్4, (వాయిస్ టుడే)

రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ అందజేయాల్సిన శాంక్షన్ లెటర్ల ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసింది. మరింత పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు.తెలంగాణ రాజీవ్ యువ వికాసం స్కీమ్ మంజూరు పత్రాల అందజేత ప్రక్రియ వాయిదా పడింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన వివరాల ప్రకారం%ొ% నేటి నుంచి జూన్ 9వ తేదీ వరకు లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్లను అందజేయాల్సి ఉంది. రూ. లక్షలోపు యూనిట్లకు ముందుగా ఇవ్వనున్నట్లు కూడా ప్రకటించింది. అయితే అనూహ్యంగా చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల అందజేత ప్రక్రియపై సర్కార్ వెనక్కి తగ్గింది.రాజీవ్ యువ వికాసం స్కీమ్ కు భారీ దరఖాస్తులు వచ్చాయి. అన్ని జిల్లాల నుంచి కలిపి 16.22 లక్షల మంది అప్లికేషన్ చేసుకున్నారు. అనూహ్యమైన రీతిలో దరఖాస్తులు రావటంతో దరఖాస్తుల పరిశీలన విషయంలో ప్రభుత్వం పలు జాగ్రత్తలను చేపట్టింది. అన్ని కోణాల్లో

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్ సెంటిమెంట్



మెదక్,, జూన్ 4, (వాయిస్ టుడే)

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సెంటిమెంటు చాలా ఎక్కువ. ఆయన హేతువాది అని ఎక్కడా చెప్పుకోలేదు. అయితే.. గియితే.. కమ్యూనిస్టు భావజాలం కొంత మేరకు ఉన్నా.. అవి ఆయన సెంటిమెంటుకు అడ్డం కూడా కాలేదు. నుదిటిన బొట్టు పెట్టినా.. ఎన్నికల సమయంలో యాగాలు చేసినా.. ఆయన సెంటిమెంటు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక్క ఎన్నికల సమయం అనేకాదు.. అసలు ఆది నుంచి కూడా సెంటిమెంటుకు పెద్ద పీట వేశారు.ఏ కార్యక్రమం ప్రారంభించాలన్నా.. ఒకటికి రెండు సార్లు పండితులను మార్చి మార్చి ముహూర్తాలు ఫిక్స్ చేయించారన్న చర్చ కూడా గతంలో ఉంది. కాళేశ్వరం భూమి పూజకు కాకినాడ పండితులతోనే కాకుండా .. ఇతర రాష్ట్రాలకు చెందిన పండితులతోనూ ముహూర్తం పెట్టించారు. ఇక, ఏదైనా పథకం ప్రారంభించా లన్నా.. ఆయన ముహూర్త బలానికి పెద్దపీట వేస్తారు. ఇలా.. సెంటిమెంటుకు ప్రాధాన్యం ఇచ్చే కేసీఆర్ కు.. "బీ" అనే పదం కలిసి రావడం లేదా? అనే చర్చ సాగుతోంది.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్రసమితిగా మార్చిన దరిమిలా.. టీఆర్ఎస్ కాస్తా.. బీఆర్ఎస్ అయింది. మరక మంచిదే అన్న యాడ్ ప్రకారం.. మార్పు మంచిదే అనుకుందాం. కానీ.. ఆ తర్వాత.. రాజకీయంగా జరిగిన.. జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. టీ కాస్తా "బీ"గా మారిన తర్వాత.. కేసీఆర్ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ఇది వాస్తవం. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు చేశాక.. కేసీఆర్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. ఆయనను అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యేలా చేసింది.

ఇక, 2022, అక్టోబరులో(రెండోసారి అధికారంలోకి వచ్చాక) టీఆర్ఎస్‌ను కాస్తా బీఆర్ఎస్ చేశాక.. అనతి కాలంలో జారు బండపై కుస్తీలు పట్టే పరిస్థితి ఏర్పడింది. మొత్తం వివరణ కన్నా.. కొన్ని కీలక పాయింట్లు చూస్తే.. కేసీఆర్ ఎంత వేగంగా గ్రాఫ్‌ను పోగొట్టుకున్నారో.. తెలుస్తుంది. అయితే.. ఇది బీఆర్ఎస్‌గా మార్పు జరిగిన తర్వాతే జరిగిన

(మిగతా 2వ పేజీలో)



## జలమండలి విస్తరణకు సన్నాహాలు



హైదరాబాద్, జూన్4, (వాయిస్ టుడే)

హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సేవలు అందిస్తున్న జలమండలి తన పరిధిని విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న జలమండలి.. ఇకపై %వా==% వెలుపల ఉన్న ప్రాంతాలకూ నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు లోపల అభివృద్ధికి మార్గం సుగమం అవుతున్న నేపథ్యంలో జలమండలి పరిధిని విస్తరించడం ద్వారా భవిష్యత్ తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న శంషాబాద్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, నార్సింగి, తుక్కుగూడ, పెద్దఅంబర్‌పేట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తెల్లాపూర్, తూంకుంట, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు ఓఆర్ఆర్‌కు అటూఇటూ విస్తరించి ఉన్నాయి. వీటి పరిధిలోని కొన్ని గ్రామాలు ఔటర్ రింగు రోడ్డు వెలుపలా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతుండటంతో.. తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఇటీవల విస్తరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.గోదావరి 2,3 దశల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు హైదరాబాద్ నగరానికి సరఫరా కానున్నాయి. ఇందులో 15 టీఎంసీలను నేరుగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. రెండేళ్లలో ఈ జలాలు అందుబాటులోకి రానుండటంతో.. దీనికి అనుగుణంగా కొత్త ప్రాంతాలకు నీటిని అందించేందుకు జలమండలి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జల మండలి 13.72 లక్షల కనెక్షన్లు కలిగి ఉంది. 1.30 కోట్ల జనాభాకు 550 ఎంజీడీల ( మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని ప్రతి రోజూ సరఫరా చేస్తుంది. జలమండలి విస్తరణతో హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు బోర్లు, ప్రైవేటు వాహనాల ద్వారా నీటికి కొనుక్కొని తాగుతున్నారు. జల మండలి విస్తరణతో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు.


## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం

### యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస




అమరావతి: రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్ ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలలను ఇప్పటికి జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేష్... పవన్ కళ్యాణ్ తో పంచుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో జామాతేలు..





హైదరాబాద్, జూన్ 4, (వాయిస్టుడే)

అటు ఆంధ్ర, ఇటు తెలంగాణలో ఒకటే పేరు అది అనిల్... జామాత దశమ గ్రహం..అంటారు..యాదృచ్చికమే గాని...రెండు చోట్ల అదే పేరు తెరపైకి వచ్చింది. వైఎస్ షర్మిల భర్తపేరు బ్రదర్ అనిల్. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భర్తపేరు అనిల్‌కుమార్. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రముఖమైన ఈ ఇద్దరు మహిళల భర్తల పేర్లు 'అనిల్' కావడం ఒక ఆసక్తికరమైన యాదృచ్ఛికం. ఈ పేరు వారి జీవితంలోని ఇబ్బందులకు కారణమా అనే ప్రశ్న సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.అనిల్' అనే పేరు సంస్కృతం నుండి ఉద్భవించింది, ఇది "వాయు దేవుడు" లేదా "గాలి" అని అర్థం. హిందూ సంప్రదాయంలో, పేరు ఎంపిక జన్మ నక్షత్రం, రాశి, జాతకంతో సంబంధం కలిగి ఉంటుంది. జ్యోతిషశాస్త్రంలో, 'అనిల్' స్వేచ్ఛ, చైతన్యం, శక్తిని సూచించే శుభప్రదమైన పేరుగా పరిగణించబడుతుంది. ఈ పేరు మొదటి అక్షరం 'అ' కొన్ని నక్షత్రాలకు (ఉదాహరణకు, అశ్విని, కృత్తిక) అనుకూలంగా ఉంటుంది. కానీ దీని శుభాశుభ ప్రభావం వ్యక్తి జాతకంపై ఆధారపడి ఉంటుంది. జ్యోతిష్యంలో, ఒక పేరు వల్ల జీవితంలో సవాళ్లు రావడం అనేది గ్రహ స్థితులు, దశలు, కర్మ ఆధారంగా ఉంటుంది, కానీ 'అనిల్' పేరు సాధారణంగా ప్రతికూల సూచనలతో ముడిపడి ఉండదు. అందువల్ల షర్మిల, కవిత ఇబ్బందులకు ఈ పేరు కారణమని ఊహించడం జ్యోతిషశాస్త్ర ఆధారంగా సమర్థనీయం కాదు.వైఎస్ షర్మిల, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి కుమార్తె, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తన అన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో విభేదాల తర్వాత, వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టారు. ఆదరణ రాకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత రాజకీయ గుర్తింపు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. 2024 ఎన్నికలలో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

గురువారం,
జూన్ 5, 2025

# బీసీసీఐకి కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా

క్రికెట్ అడ్మినిస్ట్రేటర్ అయిన శుక్లా బోర్డు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు. భారత క్రికెట్ బోర్డు నిబంధనల ప్రకారం 70 ఏళ్లు దాటిన తర్వాత బీసీసీఐలో ఏ వ్యక్తి కూడా ఏ పదవిలో ఉండకూడదు..బీసీసీఐ ప్రస్తుత ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించారు. ఆయన ప్రారంభ జీవితం విద్యారంగం, జర్నలిజంపై ఉండేది. జర్నలిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన జనసత్తా, రవివార్ వంటి ప్రముఖ పబ్లికేషన్స్ లో పనిచేశారు. పదునైన రాజకీయ విశ్లేషణ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఆయనను రాజకీయాల్లో కెరీర్‌కు సహజంగానే వెళ్లేలా చేశాయి.2000లో రాజీవ్ శుక్లా అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదట్లో అఖిల భారతీయ లోక్ తాంత్రిక్ కాంగ్రెస్‌తో, ఆ తరువాత భారత జాతీయ కాంగ్రెస్‌లోకి వచ్చారు. అనతికాలంలోనే జాతీయ అధికార ప్రతినిధిగా, ఆ తర్వాత రాజ్యసభలో ఎంపీ వరకు ఎదిగారు.రాజీవ్ శుక్లా ఉత్తరప్రదేశ్ క్రికెట్ సంఘంలో కీలక వ్యక్తి. ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో సెక్రటరీగా పని చేశారు. ఆ తర్వాత బీసీసీఐ వైపు వచ్చారు. రాజీవ్ శుక్లా 2011లో ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ఛైర్మన్‌గా నియమితులయ్యారు. వివాదాల మధ్య 2013లో ఆయన తాత్కాలికంగా పదవి నుంచి వైదొలిగారు. చివరకు 2015లో మళ్లీ ఆ పదవిలోకి వచ్చారు. 2020లో బీసీసీఐ ఉపాధ్యక్షుడయ్యారు.బిన్నీ స్థానంలో శుక్లా అధ్యక్షుడిగా నియమితులైతే జనరల్ బాడీ, అపెక్స్ కౌన్సిల్ సమావేశాలన్నింటికీ ఆయన అధ్యక్షత వహించాల్సి ఉంటుంది. బీసీసీఐ ఆడిట్ చేసిన వార్షిక ఖాతాలు, ఇతర ఆర్థిక ప్రకటనలపై సంతకం చేయాల్సిన ముగ్గురు వ్యక్తులలో ఆయన ఒకరు అవుతారు.



# లిక్కర్ క్వీన్ అంటూ యాష్కీ టార్గెట్

**నిజామాబాద్, జూన్ 4, (వాయిస్ టుడే)**



ఆమె యాక్షన్‌కి ఈయన రియాక్షన్. అప్పుడైనా ఇప్పుడైనా ఆమెకి కౌంటర్ వేసేది ఆయనేనా..? పార్టీ ఇక ఫుల్ పవర్స్ ఇచ్చే సిందా? అట్నుంచి ఎప్పుడు పొలిటికల్ మిసైల్ వదిలినా. మన పార్టీకి ఎస్ 400లా అడ్డుకోవాల్సింది నువ్వేనని అధిష్టానం చెప్పే సిందా? ఇంతకీ ఎవరా ఇద్దరు నేతలు? వాళ్ళ మధ్యనే పొలిటికల్ యుద్ధం ఎందుకు ఎక్కువగా జరుగుతోంది? తెలంగాణ రాజ కీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ అంటే. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇష్యూ నే. బీజేపీ కాంగ్రెస్ అంటూ మాటల తూటాలు ఎక్కు పెడుతున్నారామె. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా ఆరోపణలు గుప్పిస్తున్నారు. తెలంగాణ సంస్కృతిని ధ్వంసం చేసే కుట్ర జరుగుతోందని ఫైరై పోతున్నారు కవిత. ఆమె పరంగా వ్యవహారం అలా ఉంటే ఇటు కాంగ్రెస్‌వైపు నుంచి మాత్రం పెద్దగా ఎవరూ రియాక్ట్ అవ్వొద్దన్న అనధికార ఆదేశాలున్నా యట. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ని టార్గెట్ చేస్తున్నా . ఆమె విషయంలో అట్నుంచి ఇంతవరకు రియాక్షన్ రానప్పుడు మనం మాత్రం స్పందించడం ఎందుకని అనుకుంటున్నారట కాంగ్రెస్ లీడర్స్. అయితే తాజాగా మాజీ ఎంపీ మధు యాష్కీ రియాక్ట్ అవడంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయ వర్గాలు. గతంలో కూడా కవితపై మాట్లాడాలంటే ముందుండే వారు కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ. ఇద్దరు నేతలు గతంలో నిజామాబాద్ ఎంపీలుగా పనిచేసిన వారే. ఇద్దరి మధ్య రాజకీయ వైరం అక్కడి నుంచే ఉందని అంటున్నారు పరిశీలకులు. కవిత, యాష్కీ మధ్య నిజామాబాద్‌లో మొదలైన యుద్ధం ఇప్పుడు హైదరాబాద్ చేరినట్టు చెప్పుకుంటున్నారు. మొదట్నుంచి కూడా కవిత చేసే విమర్శలపై మధుయాష్కీనే ఎక్కువగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలో వరుసగా వారం రోజులుగా సాగుతున్న వ్యవ హారం పై.. సీరియస్ గానే స్పందించారు మధు యాష్కి. లిక్కర్ క్వీన్ కవిత బీజేపీ వదిలిన బాణమేనంటూ ఘాటుగా స్పందిం చారాయన. లిక్కర్ కేసునుండి బయట పడటానికి బీజేపీ సహకా రం కవితకే కావాలని, ఆమె మీద నిజామాబాద్ లో gst స్కామ్ కూడా ఉందని ఆరోపించారు యాష్కీ. తన అవినీతిని కప్పి పుచ్చు కోవడానికే ఆమె పొలిటికల్ డ్రామాలు మొదలుపెట్టారంటూ అటాక్ చేశారు కాంగ్రెస్ మాజీ ఎంపీ. ఆమె సొంత సంస్థ జాగృతిలో 800 కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ బాంబు పేల్చారాయన. జాగృతి మీద విచారణ జరిపించాలని, ఆ దిశగా సీఎం రేవంత్ ఆదేశించాలని కూడా కోరారు మధు యాష్కి. అసలామెను కాంగ్రెస్‌లో చేర్చుకొనేంత అంత ఖర్మ మాకు పట్టలేదంటూ స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారాయన. మొత్తం మీద కవిత విషయంలో ఇన్నాళ్లు సమయమనం పాటించిన కాంగ్రెస్ పార్టీ తమ తరపున కౌంటర్ వేయడానికి మధు యాష్కీకి ఫుల్ పవర్స్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. నిజామాబాద్ ఎంపీ సీట్లో ఇద్దరికీ డైరెక్ట్ ఫైట్ ఉన్నందున ఆయనే కరెక్ట్ అని భావిస్తున్నారట కాంగ్రెస్ పెద్దలు. మరీ స్పందించకుండా ఉన్నా.. ఇబ్బందే కాబట్టి అవసరమైనట్టు, సందర్భానికి తగ్గట్టుగా కవిత చేసే ఆరోపణలకు కౌంటర్స్ వేసే బాధ్యతను మధుకు అప్పగించారట కాంగ్రెస్ పెద్దలు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి సమస్యకూ తప్పకుండా పరిష్కారం కనుగొంటామని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులైన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తదితరులు ఉద్యోగ సంఘాల జేఏసీతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారని.. ఇందులో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 'కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్నీ ఒకేసారి చేయలేకపోయాం. ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనేదే ప్రభుత్వ ఆలోచన'అని భట్టి ఉద్యోగ సంఘాలకు వివరించారు. గత ప్రభుత్వ పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని.. అయినా ఉద్యోగులకు సాధ్యమైన మేర మేలు చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని భట్టి చెప్పారు. ఇప్పటికే ప్రతినెలా మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని.. ప్రభుత్వ ఆదాయం.. ఖర్చు, చేయాల్సిన పనులను బేరీజు వేసుకుంటూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సీఎం ముందుకు వెళ్తున్నారని భట్టి వివరించారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్ళు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై ఇప్పటికే కేబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ



భిన్నాభిప్రాయం లేదన్నారు. గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో త్రిసభ్య కమిటీ నివేదిక, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి నివేదిక ఇస్తామన్నారు. ఈ సమావేశంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ నవీన్ మిట్టల్, సభ్యులు లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

## ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర రాజనర్సింహ



ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో కలుషితాహారం తిని ఒకరు మృతి చెందడంతోపాటు 92 మంది అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ఉదయం ఆసుపత్రిని సందర్శించారు. సంఘటనకు గల కారణాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితను అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన రోగులను పరామర్శించిన ఆయన, జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. కాగా, ఆసుపత్రికి కలుషిత ఆహార పదార్థాలను సరఫరా చేసిన డైట్ కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగించాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అధికారులు అస్వస్థతకు గురైన వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ నెల రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అందించిన ఒక స్వీట్ వల్లే ఇది జరిగిందని వైద్య సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఇతర ఆహార పదార్థాలతోపాటు వాటి శాంపిల్స్ కూడా పరీక్షలకు పంపించామని మంత్రి తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చిన నివేదిక ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిజనిర్ధారణకోసం డీఎంఈతో కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగడం, ఓ రోగి చనిపోవడం బాధాకరమని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**కలుషిత ఆహారం వల్లే ఘటన..**

రోగుల అస్వస్థతకు ప్రధాన కారణం కలుషిత ఆహారమేనని నిజనిర్ధారణ కమిటీ తేల్చింది. డీఎంఈ డాక్టర్ రాజేంద్రకుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితలు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ పద్మజను ఆ విధులనుంచి తప్పించి.. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది. అలాగే ఆమె స్థానంలో ఉస్మానియా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ బి.శంకర్‌కు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించింది.

మొదటిపేజీ తరువాయి)

# బీఆర్ఎస్ సెంటిమెంట్

పరిణామం కాబట్టి.. కేసీఆర్‌కు 'బీ' అక్షరం కలిసి రాలేదన్న వాదన ఆయన వర్గంలో వినిపిస్తోంది.

**బీఆర్ఎస్‌గా మారాక.. ఇలా.. ఢమాల్!**

1) బీఆర్ఎస్ ఏర్పడిన ఏడాది కాలంలోనే అధికారం కోల్పోయారు.
2) బీఆర్ఎస్‌తో జాతీయ రాజకీయాలు చేయాలని అనుకుని.. ప్రాంతీయ స్థాయికి పరిమితం అయ్యారు.
3) బీఆర్ఎస్ ఏర్పడ్డాకే.. రాజకీయ చిక్కులు మరిన్ని ఎక్కువై.. కుమార్తె కేసులో చిక్కుకుని.. జైలు బాటపట్టారు.
4) బీఆర్ఎస్ గా మార్పు చేశాక.. ఎన్నికలకు ముందు ఫోన్ ట్యాపింగ్ కేసు ఉచ్చులా మారింది.
5) బీఆర్ఎస్‌గా ఏర్పాటు చేసుకున్నాక.. తెలంగాణ సమాజంలో కేసీఆర్ 'దిగ్గజం' అనే టాక్ తగ్గుముఖం పట్టింది.
6) సొంత ఇంట్లోనే రాజకీయ కుంపటి ప్రారంభమైంది.
7) చిత్రంఏంటంటే.. ఏడాదితిరిగే సరికి.. కేసీఆర్ కు ఆపరేషన్ చేయించాల్సి వచ్చింది.
8) పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను ప్రజలు స్వాగతించలేక పోయారు.
9) కన్న కూతురే కంట్లో నలుసుగా మారారు.

కొసమెరుపు ఇవన్నీ యాదృచ్ఛికాలో.. లేక కోరి చేసుకున్నవో.. ఏదైనా కూడా.. బీఆర్ఎస్ అనే పేరు మార్పు తర్వాత జరిగిన పరిణామాలు కావడంతో కేసీఆర్ అనుచరులు.. సెంటిమెంటుకు ముడిపెడుతున్నారు.

# రాజీవ్ యువవికాస్ పథకం మరింత ఆలస్యం

దరఖాస్తుదారుడి వివరాలను సేకరించే ప్రయత్నం చేసింది. విడతలవారీగా శాంక్షన్ లెటర్లను అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష లోపు యూనిట్లను ఇచ్చేందుకు సిద్ధమైంది.భారీగా దరఖాస్తులు రావటంతో పరిశీలన ప్రక్రియ కాస్త ఇబ్బందిగానే కొనసాగింది. అయితే లబ్ధిదారుల ఎంపిక పక్కాగా ఉండాలని%ొ% అనర్హులకు దక్కవద్దనే అభిప్రాయాలు భారీగా వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని ప్రభుత్వంలోని మంత్రులు%ొ%. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. ఒక్క అనర్హుడికి కూడా స్కీమ్ అందవద్దని స్పష్టం చేశారు. ఈ అంశంపై మంత్రివర్గ భేటీలో చర్చించి%ొ% నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. దీంతో ఇవాళ చేపట్టాల్సిన మంజూరు పత్రాల జారీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా పడాల్సి వచ్చింది.జూన్ 5వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ఇందులో యువ వికాసం స్కీమ్ తో పాటు మరికొన్ని స్కీమ్ లపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు చివరి నిమిషంలో శాంక్షన్ లెటర్ల ప్రక్రియ వాయిదా పడటంతో పలువురు దరఖాస్తుదారులు నిరాశకు లోనయ్యారు.ఈ స్కీమ్ కింద ఈ ఏడాదికి 5 లక్షల మంది అర్హులను(లబ్ధిదారులను) ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీని కోసం రూ.6,250 కోట్ల నిధులను కేటాయించింది. కేబినెట్ భేటీ తర్వాత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముందుకుసాగటంతో పాటు శాంక్షన్ లెటర్లను అందజేసే అవకాశం ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో జామాతేలు..

ఆమె కడప నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, విజయం సాధించలేకపోయారు.షర్మిల భర్త అనిల్ కుమార్, ఒక క్రై స్తవ ప్రచారకుడు, ఆమె రాజకీయ నిర్ణయాలపై ప్రభావం చూపినట్లు కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచించాయి. ఉదాహరణకు, బయ్యారం గనుల వివాదంలో అతని పేరు వివాదాస్పదంగా మారింది, కానీ ఇవి ఎక్కువగా ఆరోపణలు మాత్రమే. షర్మిల సవాళ్లు రాజకీయ పోటీ, కుటుంబ విభేదాలు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆమె స్థానం కోసం పోరాటం నుండి ఉద్భవించాయి. ఈ సమస్యలకు 'అనిల్' పేరుతో సంబంధం లేదని స్పష్టమవుతుందికల్వకుంట్ల కవిత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుమార్తె, భారత రాష్ట్ర సమితి నాయకురాలిగా గుర్తింపు పొందారు. 2024లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆమె అరెస్టు రాజకీయంగా వివాదాస్పదమైంది. ఈ కేసు కేంద్ర ఏజెన్సీలైన ఈడీ మరియు సీబీఐ దర్యాప్తులతో ముడిపడి ఉంది, ఇది బీఆర్ఎస్ పార్టీ రాజకీయ స్థితిని బలహీనపరిచింది. అదనంగా, ఆమె తన సోదరుడు కేటీఆర్‌తో కొన్ని రాజకీయ విభేదాలను ఎదుర్కొన్నట్లు గీలోని కొన్ని చర్చలు సూచిస్తున్నాయి. కవిత భర్త అనిల్ దేవ్ ఈ వివాదాలలో ప్రత్యక్షంగా ప్రమేయం లేనప్పటికీ, ఆమె సవాళ్లు రాష్ట్ర రాజకీయ ఒడిదొడుకులు, చట్టపరమైన ఒత్తిడులు పార్టీలో ఆమె పాత్రకు సంబంధించినవి. 'అనిల్' పేరు ఈ సమస్యలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టమవుతుంది.షర్మిల, కవిత భర్తల పేరు 'అనిల్' కావడాన్ని ఒక యాదృచ్ఛికంగా గుర్తించి, ఈ పేరు వారి ఇబ్బందులకు కారణమా అని ప్రశ్నించాయి. ఈ చర్చలు ఎక్కువగా హాస్యాస్పదంగా లేదా ఊహాగానాలుగా ఉన్నాయి, కానీ ఇవి వాస్తవ ఆధారాలపై ఆధారపడవు. "అనిల్ అనే పేరు షర్మిల, కవితలకు శాపంగా మారిందా?" అని సరదాగా ప్రశ్నించగా, మరొక పోస్ట్ ఈ ఇద్దరు మహిళల రాజకీయ సవాళ్లను వారి భర్తల ప్రభావంతో ముడిపెట్టింది. అయితే, ఈ ఆలోచనలు వాస్తవికత కంటే ఊహాజనితమైనవి.తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా చురుకైన మహిళలు ఎదుర్కొనే సవాళ్లు తరచూ కుటుంబ నేపథ్యం, సామాజిక అంచనాలు, రాజకీయ పోటీతో ముడిపడి ఉంటాయి. షర్మిల, కవిత ఇద్దరూ బలమైన రాజకీయ కుటుంబాల నుండి వచ్చినవారు, కానీ వారి సొంత గుర్తింపు సాధించడం కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంలో, వారి భర్తల పేరు 'అనిల్' కావడం కేవలం యాదచ్ఛికం మాత్రమే, మరియు ఈ పేరు వారి సవాళ్లకు కారణమని భావించడం ఆధార రహితం.జ్యోతిషశాస్త్రంలో, ఒక వ్యక్తి జీవితంలో సవాళ్లు గ్రహ స్థితులు, దశలు, వ్యక్తిగత కర్మపై ఆధారపడతాయి, కానీ పేరు ఒక్కటే ఈ సవాళ్లకు కారణం కాదు. అదే సమయంలో, సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి చర్చలు తరచూ రాజకీయ ఉద్దేశాలతో లేదా హాస్యం కోసం జరుగుతాయి. షర్మిల, కవిత విషయంలో, వారి సవాళ్లు రాజకీయ ఒత్తిడులు, చట్టపరమైన సమస్యలు, మరియు కుటుంబ డైనమిక్స్ నుండి ఉద్భవించాయి, 'అనిల్' అనే పేరు నుండి కాదు

# ఎర్రగడ్డ ఆసుపత్రిలో రోగులకు అస్వస్థత

## ::: హరీష్ రావు మండిపాటు

మెదక్ : వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు తీవ్ర విమర్శలు చేసారు. హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేత కావడం లేదు. ఎర్రగడ్డలో మానసిక రోగులకు అన్నం పెట్టడానికి చేత కావడం లేదు. 70 మంది అస్వస్థతకు గురైతే సీఎం ఇప్పటివరకు స్పందించలేదు. వేములవాడలో కోడెల మృత్యువాత పడుతుంటే మీకు సోయి లేదా అని నిలదీసారు. ఇప్పటివరకు గడ్డి లేక 27 కోడెలు చనిపోతే ప్రభుత్వం ఎం చేస్తున్నట్టు. మీకు చేత కాకపోతే మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను మేము కాపాడుతాం. ఎంత సేపు మాపై కక్ష కట్టి ఏ కేసుల్లో ఇరికించాలి, ఏ కమిషన్ వెయ్యాలి అన్న ఆలోచనలే కానీ అసలు సమస్యలు పట్టించుకోరా. రేపటి క్యాబినెట్ మీటింగ్ లో రైతు బంధు డబ్బులను విడుదల చేయాలని అన్నారు.

# ఆగస్టు 19-22 వరకు జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్‌లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ ఏర్పాటు

## మహాసభల సందర్భంగా ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాలు నిర్వహిద్దాం

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు




కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని (మహారాజ గార్డెన్)లో 2025, ఆగస్టు 19-22 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన సీపీఐ మేడ్చల్ జిల్లా సమితికి వారు అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. అందుకే రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే , మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్ కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారత దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు.

మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్సాహంకు, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమామహేష్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, జీ. దామోదర్ రెడ్డి, జే. లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. స్వామి, హరినాధ్ రావు, ఎస్. శంకర్ రావు, శంకర్, టి. సత్య ప్రసాద్, కృష్ణ, లతో పాటు సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్, సహదేవ్, శశిదర్ రెడ్డి, సల్మాన్ బేగ్, యాదయ్య, మాధవి, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర, నాగరాజు, రవి చంద్ర, ప్రమీల, డీజీ. నరేంద్ర ప్రసాద్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం



కుత్బుల్లాపూర్, జూన్ 4(వాయిస్ టుడే): రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వములో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల బాలరాజు,పగడాల వెంకటేష్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారామే లక్ష్యం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్, జూన్ 4(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మల్లంపేటలోని కుమ్మరి రాము గృహ ప్రవేశం మరియు శంభీపూర్ ఫంక్షన్ హాల్ లో మల్లంపేట్ నివాసులు రేవతి పోశెట్టి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, అర్కల ఆనంద స్వామి ముదిరాజ్, మహేందర్ యాదవ్, నరసింగం భరత్, వార్డు ప్రెసిడెంట్లు రమేష్ ముదిరాజ్, లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ బాలకృష్ణ, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కులగణనలో బీసీల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం పై కార్యాచరణ చేపట్టాలి

### మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని ఖైరతాబాద్ కార్యాలయంలో కి బుధవారం మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ వినతి పత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీలో మున్నూరు కాపు ఏకైక ఎమ్మెల్యే గెలిచినారు కావున ఆది శ్రీనివాస్ గారికి మంత్రి పదవి ఇవ్వాలని కోరడం జరిగినది. ఈ నేపథ్యంలో బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సానుకూలంగా స్పందిచారు. ఈ వినతి పత్రాన్ని పైన కార్యాచరణ ను చెప్పాడుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండా దేవయ్య మాట్లాడుతూ కులగణనలో మున్నూరు కాపుల సర్వేలో సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని మున్నూరు కాపుల పేరు ప్రక్కన రావు, రెడ్డి ఉండడం వల్ల సంఖ్య తగ్గిపోయినదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఆర్ వి మహేందర్ కుమార్, పటేల్ , డాక్టర్ విశాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతల వినతి

కూకట్‌పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): తెలంగాణ లో కులగణనలో సర్వేలో మున్నూరు కాపుల సంఖ్య తగ్గిపోయినది కావున మున్నూరు కాపు కులస్తులు పేరు పక్కన రావు, రెడ్డి ఉండటం వలన సంఖ్య తగ్గిపోయినదని వినతి పత్రంలో తెలిపారు. మున్నూరు కాపు కులము అంటేనే వ్యవసాయ ఆధారిత కుటుంబాలు గ్రామస్థాయిలో మున్నూరు కాపులను పటేల్ అని పిలుచుకుంటారని పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వము ద్వారా మున్నూరు కాపు పేరు పక్కన పటేల్ అని గెజిట్లో చేర్చాలని వినతి పత్రంలో వివరించారు. మున్నూరు కాపులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మున్నూరు కాపు కార్పొరేషన్ నిధులు ఇవ్వాలని ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాలబాలికల హాస్టల్ భవనిర్మాణముకు నిధులు ఇవ్వాలని కోరడం జరిగినది స్వతంత్రం వచ్చినప్పటి నుండి మున్నూరు కాపులకు క్యాబినెట్లో మంత్రి పదవులు ఇచ్చారన్నారు. ఇప్పుడున్న క్యాబినెట్లో మున్నూరు కాపులకు ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ పార్టీలో మున్నూరు కాపులకు కు మంత్రి పదవి, నామినేటెడ్ పదవులు కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా కోక పేటలో ఆత్మ గౌరవం నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని, స్థానిక ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులకు స్థానిక పదవులలో అవకాశం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి 33 జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు అందరూ కలవడానికి అవకాశము ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీరు ఇచ్చిన వినతిపత్రం



## శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహెూత్సవంలో పాల్గొన్నా కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 128 డివిజన్ రోడమేస్త్రి నగర్ లోని శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఆంధ్ర ప్రభ పాత్రికేయుడు మజ్జిగ పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఆంధ్రప్రభ పాత్రికేయ మిత్రులు, సోదరులు దాసరి రాహుల్ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు దాసరి శ్రీనివాసరావు - ప్రసన్న జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో పాల్గొని బాటసారులకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేసవిలో మండుటెండలో ప్రతిరోజు 800 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్న దాసరి రాహుల్ అలాగే ఇంక నుండి ప్రతి శనివారం తల్లిదండ్రుల పేరుపై అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దాసరి రాహుల్ తెలిపారు. వారు చేస్తున్న సేవకు వారి మిత్ర బృందం అభినందించారు. తల్లిదండ్రులను , గురువులను మరిచిపోతున్న నేటి సమాజంలో దాసరి రాహుల్ ముందుకు వచ్చి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి సేవలు స్మరిస్తూ, గౌరవిస్తూ సమాజాన్ని మేల్కొల్పే ఇలాంటి కార్యక్రమాలు చేయడం యువ నాయకుడు గాదె శివ చౌదరి నిజంగా అభినందనీయమని కొనియాడారు.



## శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడమేస్త్రి నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి మరియు శ్రీ వీరభద్ర స్వామివారి బోనాల మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీస్సులతో అమ్మవారి ఆశీస్సులు పొందారు..



## శ్రీ శ్రీ శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహెూత్సవంలో పాల్గొన్నా కోలన్ హన్మంత్ రెడ్డి


కుత్బుల్లాపూర్, జూన్ 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని తమిళ్ బస్తి శ్రీ శ్రీ శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహెూత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ నేత మాధవరం కాంతారావు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాప అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా బీజేపీ నేత మాధవరం కాంతారావు బుధవారం పార్క్ హయత్ హెూటల్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 5 జూన్ 2025



## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ గుడ్స్ రోడ్, ఈనాడు ఆఫీస్ దగ్గర లో ఉన్న శ్రీ పోచమ్మ, శ్రీ ఎలమ్మ, ఆలయ కమిటి ఆహ్వానం మేరకు శ్రీ పోచమ్మ, శ్రీ ఎలమ్మ,శ్రీ ముత్యలమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి అన్ని విభాగాల నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, ఎల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, నారాయణ, తూము సంతోష్, మల్లేష్ యాదవ్, శ్రవణ్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు అలాగే ఆలయ కమిటి తరపున జిల్లా జీత్ రావ్, జిల్లా బాబురావు, జిల్లా రామ్ మూర్తి, జిల్లా సంజీవ రావు, జిల్లా శేఖర్, జిల్లా శంకర్,జిల్ల మధు, జిల్ల వినయ్ కుమార్ ఇతర కమిటి సభ్యులు బండి రమేష్ కు, తూము వేణుకి, కాంగ్రెస్ నాయకులను స్వాగతించి శాలువాతో సన్మానించారు.



## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లోని ఈనాడు ఆఫీస్ దగ్గర గల శ్రీ పోచమ్మ ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు ల ఆహ్వానం మేరకు శ్రీపోచమ్మ , ఎల్లమ్మ , బంగారు మైసమ్మ, ముత్యాలమ్మ , ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్ .నాగేంద్ర ,కొల్లా శంకర్ , పండుగ సూర్య , కలిగినిడి ప్రసాద్ , పోలె బోయిన శ్రీనివాస్ ,పులగం సుబ్బు కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు,జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్ జిల్ల గోపాల్, జిల్ల మధు,జిల్ల వినయ్ పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీకి సత్కారం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీని ఏర్పాటు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేసి వారి నూతన కార్యాలయంలో (క్రైతలాపూర్ రోడ్) కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కృత్షతలు తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు. గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను సన్మానించి కృత్షతలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్) మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, గొండ్లల రవీందర్ గౌడ్, తీగల కృష్ణారావు, ముసలి బాలరాజ్, గుత్తికొండ వెంకట్రావు, అంకెనపల్లి రమేష్, అరిగే శ్రీనివాస్, చేరుకుల రాజు యాదవ్, తూర్పటి కృష్ణవేణి, ఉప్పల విద్యాకల్పన, భాషిపాక నాగమణి పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రతీస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తూము శైలేష్ కుమార్

వాయిస్ టుడే:జూన్ 4(వాయిస్ టుడే) మూసాపేట్‌లో శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయం పునః ప్రతిష్ట కార్యక్రమం లో తూము శైలేష్ కుమార్ హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# రిజర్వేషన్లను పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

### రాజకీయ పార్టీలు, ప్రతి పక్షాలు బి.సి.లకు మద్దతు ఇవ్వాలి....

### ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని కుల సంఘాలకు పిలుపు....

### ముఖ్యమంత్రి కి లేఖ...



సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల ను 42 శాతం కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని, రిజర్వేషన్లను పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఊరు వాడ ఆందోళనలు చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బుధవారం విద్యానగర్ బి.సి భవన్ లో రిజర్వేషన్లు 42 శాతం కు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని 14 బి.సి సంఘాలు సమావేశమై ముఖ్యమంత్రికి లేక ద్వారా విజ్ఞప్తి చేశారు. 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ప్రభుత్వం ఇంత వరకు క్లారిటీ ఇవ్వడం లేదనీ, రిజర్వేషన్ విషయంలో ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరి ప్రకటించాలనీ, రాజకీయ పార్టీలు, ప్రతి పక్షాలు బి.సి.లకు మద్దతు ఇవ్వాలనీ కోరారు. ముక్తకంఠంతో బీసీలు అంతా కోరుకునేది ఒకటేనని 42% కు బిసి రిజర్వేషన్ పెంచుతూ జీవో జారీ చేయాలనీ, లేని పక్షంలో గ్రామస్థాయి నుండి ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని బీసీలకు పిలుపునిచ్చారు. 12 నెలల క్రితం జరగవలసిన స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గూర్చి వాయిదా పడుతూ జాప్యం జరిగిందని, ఐనా ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదనీ, పరిష్కారం కాకుండా, రిజర్వేషన్లు శాతం పెంచకుండా ఎన్నికలకు వెళ్ళడం న్యాయం కాదన్నారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారనీ, దాని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ చేయలేదన్నారు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రం కు పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి-గతి తెలియడం లేదన్నారు. రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, ముఖ్యమంత్రి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుందన్నారు. పలుమార్లు పలు విధాలుగా, ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు, మరోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారన్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలినీ, "హక్కు ఉంటే అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారన్నారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుందన్నారు. ఒక్కో పార్టీ ఒక చోట ఇస్తే అగ్ర కులాల డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 73-74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చన్నారు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం ఉందన్నారు. జనాభా లెక్కలు ఉన్నాయని అసెంబ్లీలో చట్టం చేశారు. సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసినందున. చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేనందున అన్ని కోణాల్లో సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుందన్నారు. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు చూసుకుంటారన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా తాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటాయన్నారు. జి.ఓ దయచేసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.క కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెంపుకు కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుందనీ, తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి కేంద్రానికి పంపి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. విద్యా, ఉద్యోగాలపై 50% సీలింగ్ సుప్రీం కోర్టు విధించిందని, కాబట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో 14 కుల సంఘాల నాయకులు జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, జి.అనంతయ్య, రామ్మూర్తి, మోడి రాందేవ్, మణికంఠ, గోరిగె మల్లేష్ యాదవ్, సి.రాజేందర్,నిమ్మల వీరన్న, అల్లంపల్లి రామకోటి, కూనూరు నర్సింహ గౌడ్, బర్క కృష్ణ, ముత్యం వెంకన్న గౌడ్, టిఆర్ చంద్ర లు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో జిహెచ్ఎంసి ప్రత్యేక డ్రైవ్



సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, వర్షాకాలం లో ముందస్తు వర్షాలను దృష్టిలో పెట్టుకొని ముషీరాబాద్ నియోజకవర్గ అడిక్మెట్ డివిజన్ లలిత నగర్ కాలనీ లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. సుమారు వంద మంది జిహెచ్ఎంసి కార్మికులతో కాలనీలో ప్రత్యేకంగా మట్టి,ఇసుక, ఫుట్పాత్ల పై వెలసిన చెట్లను కొమ్మలను మట్టి దిబ్బలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. వర్షాకాలం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని దీనితో వర్షపు నీరు తాపీగా నాలాలోకి వెళ్లడానికి ఈ డ్రైవ్ ను చేపట్టినట్లు తెలిపారు. రెండవ తారీకు నుండి మొదలైన ఈ డ్రైవ్ 20 వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏం హెచ్ ఓ ప్రవీణ,శానిటేషన్ ఎస్ఎఫ్ఐ చంద్రశేఖర్, నవీన్ బాబు, గంగాధర్, శ్రీధర్ రెడ్డి, హరికుమార్‌లతో పాటుగా పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్ర యాదవ్‌పై ఏపీ పోలీసుల దాడి అప్రజాస్వామికం: శ్రీకాంత్ యాదవ్

సికింద్రాబాద్, జోన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగుల హక్కులు, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు ఉద్యమిస్తూ, నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న భారత చైతన్య యోజన పార్టీ (బీసీవై పార్టీ) జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ పై ఏపీ పోలీసులు జరిపిన దాడిని తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (టీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎం. శ్రీకాంత్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. దాడికి వ్యతిరేకంగా టీఎస్ఏ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడలో ధర్నాచౌక్ వద్ద జరిగిన డీఎస్సీ నిరుద్యోగుల నిరసనలో పాల్గొన్న రామచంద్ర యాదవ్ పై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఈ ఘటనను సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ డిజిపి స్పందించి దాడికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజు యాదవ్, సురేష్ గౌడ్, భగత్ సింగ్, గణేష్ మాదిగ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు చింతలపల్లి ఆలయ ఆవరణలో జూన్ 6న జరిగే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ని ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన సందర్భం లో మాట్లాడారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భూత భవిష్యత్తు వర్తమానం ముందే చెప్పారని, 400 సంవత్సరాల క్రితమే జరిగేది జరగబోయేది వివరించారని అన్నారు. జూన్ 6న ఆలయ వార్షికోత్సవం తో పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ చారి, జహంగీర్, ఆంజనేయులు, నామాల వెంకటేష్ చారి, బంగారు తిరుమల చారి, మునిగంటి నరసింహ చారి, బాషపల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ, గోదావరి జలాల దోపిడిపై 9న అఖిలపక్ష సమావేశం

### పలు పార్టీ నాయకులకు ఆహ్వానం..

### ఎర్ర సత్యనారాయణ...



సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): గత 57 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో, ప్రస్తుత 11 సం.లలో ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ వివిద లూప్ లైన్ల ద్వారా ఆంధ్ర పాలకులు చేస్తున్న క్రిష్ణా, గోదావరి జలాల అనదికార దోపిడీ పై సమగ్ర చర్చ కై ఈ నెల 9 న జరిగే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, సమావేశానికి అన్ని పార్టీలను ఆహ్వానించామని తెలంగాణ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 24 జరిగే ఇరు రాష్ట్రాల సంయుక్త సమావేశం లో చంద్రబాబు వ్యూహాత్మక కేంద్ర జల సంఘ సమావేం ద్వారా గోదావరి - కావేరి అనుసంధానం పేరిట పోలవరం, కనకచర్ల రెగ్యులేటరీ ప్రాజెక్టుల పేరున గోదావరి నీళ్ళను పెద్ద ఎత్తున మింగే కుట్రపై ఏకాభిప్రాయం పై ప్రధానంగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

1956లో ఆంధ్ర తో కలిసిన తర్వాత కోల్పోయిన బౌగోళిక నీటి దోపిడిపై కేంద్ర పరిహారాని కై ఈ చర్చ ఉంటుందని తెలిపారు. గోదావరి -కృష్ణ లపై తెలంగాణలో 1942 నుండి ఇప్పటి వరకు డిజైన్ చేయబడి సమైక్య పాలన పేర ఆంధ్ర పాలకులు దురుద్దేశ్యపూర్వకంగా ముందుకు పోలేక పోయిన ప్రాజెక్టులన్నీ పూర్తి అయిన తర్వాతనే ఆంధ్రకు తెలంగాణ నీరుంటుందనే అంశంపై చర్చ ఉంటుందని తెలిపారు. 1956 నుండి జాతీయ పంచవర్ష ప్రణాళికలు అమలైనప్పటి నుండి ఆంధ్రకు ఉపయోగపడే ప్రాజెక్టులన్నీ జాతీయ హెూదాతో, కేంద్ర నిధులితో పూర్తయిన నేపథ్యంలో ఆనాటి నుండి పెండింగ్ లో ఉన్న గోదావరి మల్టీ పర్పస్ పాజెక్టు, అప్టర్ క్రిష్ణ పారజెక్టలను "నవీకరించి " జాతీయ హెూదాతో నిధులతో ఆమోదంతో వచ్చిన తర్వాతేనే కేంద్రం మధ్యవర్తిత్వానికి నైతిక అర్హత ఉంటుందనీ తెలిపారు. ఈ అంశాలన్నింటిని వివరిస్తూ వివిధ పార్టీల నాయకుల్ని బి.మహేశ్ గౌడ్ (కాంగ్రెస్) జి. కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ (బిజెపి). కె.మధుసూదనచారి (టిఆర్ఎస్), అజిత్ పాషా (సిపిఐ) తదితరులను ప్రతినిధుల బృందం కలిసి ఆహ్వానించిందని, ప్రతినిధుల బృందంలో గుజ్జ క్రిష్ణ, నంద గోపాల్, సుధాకర్, ఉదయ్ లు ఉన్నారన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.





### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్( వాయిస్ టుడే ) జూన్ 04 : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్ మండలం యెనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 04: రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళు తున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు.

ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



## గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**- ఉర్సు ఎల్లమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి సహకారం.**

**-కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు**

**-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 04: ఖిలా వరంగల్ కరిమాబాద్ ఉర్సుగుట్ట లక్ష్మీ కన్వెన్షనల్ హాల్ లో గౌడ కులస్తులు నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో తొలుతా ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావును గౌడ కులస్తులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ గౌడ కులస్తులకు అన్ని విధలా అండగా ఉంటానని, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం పనులకు తగిన సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావు తెలిపారు. ఉర్సు, కరీమాబాద్ గౌడ కులస్తులకు చెందిన 80 గజాల రిజిస్ట్రేషన్ దస్తావేజులను కొండా మురళి పంపిణీ చేశారు. ఎల్లమ్మ ఆలయం పునర్నిర్మాణం పనులకు దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ.50 లక్షలు మంజూరు చేస్తామనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు గౌడ కులస్తులు అండగా ఉండాలని, కాంగ్రెస్ ను గెలిపించాలని అయన కోరారు. గౌడ కులస్తులకు అన్ని వేళలలో అండగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కల్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఇక ముందు అలా జరగకుండా ఉండడం కోసం వెనుకబడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడమే కాకుండా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తుందన్నారు పాఠం యొక్క కిట్లు ఈత కార్మికులు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు బత్తిని వసుంధర, నాగపూరి కల్పన, శోభ, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, గౌడ సంఘం పెద్దలు బత్తినిఅఖిల్, శ్యామ్, మదూరి సుధాకర్, మండా వెంకన్న, బత్తిని హరి, సతీష్, నాగపూరి సంజయ్ బాబు, కుమారస్వామి, బుజ్జి బాబు , గడ్డం యుగేందర్ పాల్గొన్నారు

# పేదల కలలను సహకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**- కాంగ్రెస్ పార్టీ**
**యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి**



వీణవంక జూన్ 4 (వాయిస్ టుడే): వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల అర్హత పత్రాలను యువ నాయకులు రాకేష్ రెడ్డి అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పేదల కలలను సహకారం చేస్తూ పేద ప్రజలకు ఇండ్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేదల పక్షాన ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలిసే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఏ ఒక్కనాడు ఒక రేషన్ కార్డు గాని ఇల్లు లేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసిన దాఖలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని మాట ఇచ్చిన విధంగానే ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు ్తందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేస్తా అని ఏ విధంగా అయితే మాట ఇచ్చారో ఆ విధంగానే అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి మాట ఇచ్చిన విధంగానే ప్రతి రంగంలో మహిళలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్తారని రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి.,గ్రామ శాఖ అధ్యక్షులు దాసారపు ప్రభుదాస్ మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్. గ్రామ యువ నాయకులు, మద్దుల ప్రశాంత్ పటేల్, దోమకొండ రవి, పరశురాం రెడ్డి, ఇసాక్, ఏసు రాజు, సమ్మిరెడ్డి రాజిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## తుమ్మనపల్లిలో దశాబ్దాల కలను నెరవేర్చిన యువనేత వొడితల ప్రణవ్ బాబు

**స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో శ్రీకారం**
**గ్రామస్థుల నుంచి అభినందనలు**



హుజురాబాద్ జూన్ 4 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తుమ్మనపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారు. గ్రామంలో చాలా కాలంగా స్మశాన వాటిక లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రణవ్ బాబు స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా గ్రామస్థులు అందించిన వినతిపత్రం ఆధారంగా తుమ్మనపల్లికి వచ్చిన ప్రణవ్ బాబు స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, ఆలస్యం లేకుండా స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో పనులకు శ్రీకారం చుట్టారు. ప్రణవ్ బాబు తీసుకున్న ఈ సమర్థ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ప్రణవ్ బాబు మాట ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించడం చూసి గౌరవంగా అనిపిస్తోంది. ఇలాంటి నాయకుడు మాకు ఇప్పటివరకు కనిపించలేదు అంటూ వారు ప్రశంసలు కురిపించారు. గ్రామ అభివృద్ధికి ప్రణవ్ బాబు చేసిన ఈ కృషి స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల మద్దతుతో ముందుకెళ్తున్న యువనేతగా ప్రణవ్ బాబు మరోసారి నిరూపించుకున్నారు.



## రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

హుజురాబాద్ జూన్ 4 (వాయిస్ టుడే): జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ొ% రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని,భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య,రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయం చేస్తున్న వారిలో 36 % కౌలు రైతులే

**– రైతు స్వరాజ్య వేదిక.. గుర్తింపునకు నోచని కౌలురైతులు**

ఇల్లందకుంట జూన్ 4 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండల పరిధిలోని సిరిసేడు గ్రామంలో రైతు స్వరాజ్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో కౌలు రైతుల గురించి బుధవారం సర్వే చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం చేస్తున్న వారిలో 36 శాతం కౌలు రైతులే ఉన్నారని, వీరికి సరియైన గుర్తింపు లేక ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారం అందక, అప్పుల బాధతో కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రైతు స్వరాజ్య వేదిక వారు తెలిపారు.

ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని వెల్లడించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2011 లో కౌలు రైతుల అధీకృత సాగుదారుల చట్టం తెచ్చి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ చట్టం అమలు చేయకపోవడం వలన కౌలు రైతు గుర్తింపునకు నోచుకోవడం లేదని వెల్లడించారు. పంటను అమ్మడంలో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారని వివరించారు. ఈ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నదని, మరి కౌలు రైతులకు ఎలా అందిస్తున్నారు? వారికి బోనస్ వస్తుందా లేదా ? అనే విషయమై సర్వేలో అడగగా, భూమికి కౌలు ధరలు ఈ బోనస్ వచ్చిన నాటి నుంచి పెరిగాయనే విషయం తెలిసిందని వివరించారు. కార్యక్రమం లో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ కొండల్‌రెడ్డి, సామాజిక కార్యకర్త వంగ రామకృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సభ్యులు రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య, సాకర్మాన్ వెంకటేశ్, ముక్క శశికుమార్, కొమ్మరాజుల అనూష , కొలుగురి స్వర్ణలత, కాయిత అన్నపూర్ణ, హైదరాబాద్ సెంట్రల్ విద్యార్థిని శ్రీ హిత, గ్రామస్తులు, చిరంజీవి పాల్గొన్నారు.



## చెక్ పోస్ట్‌ల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ ల ఏర్పాటు**

**జిల్లెల్ల చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.**

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా : జిల్లాలో బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా అరికట్టడానికి జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది నిర్వహించే వాహనాల ఎంట్రీ రికార్డ్ లను పరిశీలించి, చెక్ పోస్ట్ లో గల సిబ్బందికి తగు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్బంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవడం జరిగిందని, గోవుల అక్రమ రవాణా గోవధ నివారించేందుకు జిల్లా సరిహద్దుల (జిల్లెల్ల, పెద్దమ్మ, మానాల క్రాస్ రాడ్) వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తనిఖీల్లో సరైన పత్రాలు ఉన్న రైతులకు సంబంధించిన లేదా వ్యవసాయనికి సంబంధించిన పశువుల రవాణాకు ఆటంకం కలిగించకుండా సిబ్బంది విధులు నిర్వహిచాలని తెలియజేశారు. చెక్పోస్ట్ వద్ద ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఇతర డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ యంత్రాంగామంతా సమన్వయముతో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్పీ వెంట ఎస్.ఐ శంకర్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంల కేంద్రమును తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రజిత టిబి ముక్త్ భారత్ అభియాన్ 2 రోజు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమము మరియు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేసినారు. హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల రుద్రవరం ఆరోగ్య ఉప కేంద్రమును, అనుపురం ఆరోగ్య ఉపకేంద్రమును టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 60 సంవత్సరాలు పైబడిన వారందరూ, డయాబెటిక్, అనారోగ్య సమస్యలతో ఉన్నవారు టీబీ తెమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా అవగాహన కల్పిస్తూ సకాలంలో లక్ష్యాలు సాధించి టిబి రహిత ఆరోగ్య కేంద్రముగా సాధించాల్సిందిగా సూచిస్తూ, ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ సకాలంలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు టీకాలు ఇప్పించవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ, కేంద్ర ఆరోగ్య పథకాలపై సమీక్షించినారు. ఈ కార్యక్రమంలో డిఐఓ సంపత్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయిని మృతి

కోదాడ :జూన్ 4(వాయిస్ టుడే ప్రతినిధి.) రోడ్డు ప్రమాదంలో . విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం ఎల్ ఎన్ రెడ్డి (ముస్కుల లక్ష్మీ నరసింహ రెడ్డి) 63, మంగళవారం సాయంత్రం మృతి చెందారు. మార్చ్ 6న కొమరబండ వై జంక్షన్ వద్ద గుర్తుతెలియని వాహనము ఢీ కొట్టి వెళ్ళింది. ఆయన తలకు బలమైన గాయం కావడంతో స్పృహ కోల్పోవడం జరిగింది. అనంతరం ఖమ్మం, హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందడం జరిగింది. ఫలితం లేకపోయింది. నాటి నుండి మృత్యువాత పడే వరకు హాస్పటల్ లోనే కోమాలో ఉండి మృత్యు తో పోరాడితుది శ్వాస విడిచారు. వీరి స్వగ్రామం ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం కొత్తూరు గ్రామం. ఎం ఎల్ ఎన్ రెడ్డి ఉపాధ్యాయులుగా చిన్నారి గూడెం, రామాపురం, గణపవరం, కొమరబండ, ముకుందాపురం గ్రామాలలో సేవలు అందించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు.ఆయన మృతి పట్ల పలు జర్నలిస్టు సంఘాల నాయకులు,ఉపాధ్యాయ సంఘాలు, విశ్రాంత ఉపాధ్యాయులు, రాజకీయ ప్రముఖులు, ప్రజలు కడసారి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



## మూడు నెలలకు ఒకేసారి బియ్యం పంపిణీ

**పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి దేవి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 4 మూడు నెలల బియ్యము పంపిణీ : రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు ఈసారి మూడు నెలలకు సంబంధించి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి తెలిపారు. జిల్లాలో ఆదివారం బియ్యం పం పిణీ మొదలుకాగా, ఆమె పలు రేషన్ షాపు ల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ కార్డుదారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ను ఎంఎల్ఎస్ పాయింట్ నుండి చౌకధరల ధూఖనములకు ధఫల వారీగా తరలించుచున్నారని తెలిపారు. ఈనెలలో 30వ తేదీ వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపులలో నేటి వరకు 32,488 మంది కార్డుదారులు బియ్యం తీసుకు న్నారని డీసీఎస్ఓ రుక్మిణీ దేవి తెలిపారు.

# రాజన్న సన్నిధిలో ఏం జరుగుతుంది..

**- సామర్థ్యానికి మించి గోవులు ఉండటంతో ఇరుకుగా మారిన గోశాల**

**- మేత తినే సమయంలో జరిగే పోట్లాటలో గాయాలపాలై మృత్యువాత పడుతున్న ఘటనలు**

**- గత 5 రోజుల్లో మొత్తం 26 కోడెలు మృతి చెందాయని మరో 14 అనారోగ్యంతో ఇబ్బందులు**



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: కోడె చెల్లింపు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామికి(రాజన్న) మాత్రమే సొంతమైన ప్రత్యేక మొక్కు ఇది. కొందరు భక్తులు ఇంటి నుంచి నిజ కోడెలను తీసుకొస్తారు. మరికొందరు ఇక్కడే గోశాలలో ఉన్నటువంటి వాటితో మొక్కులు తీర్చుకుంటారు. ఈ కోడెల సంరక్షణకు కోసం ప్రత్యేకంగా గోశాల ఉంది. 6 ఎకరాల విస్తీర్ణంలోని గోశాలలో ఆరు షెడ్లు ఉన్నాయి. ఒక్కో షెడ్డులో గరిష్ఠంగా 50 కోడెలు వరకు ఉంచొచ్చు. అంటే మొత్తం 300 కోడెలకు సరిపోతుంది.

ప్రస్తుతం ఉన్న గోశాలలో కోడెల సంఖ్య 1,230. గోశాలలో పొరుగుసేవల విభాగంలో 2 సహాయకులే ఉన్నారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి కోడె మొక్కుల ద్వారా ఏటా సుమారు రూ.23 కోట్ల ఆదాయం సమకూరుతోంది. గోశాలలోని కోడెల సంరక్షణకు ఆలయ బడ్జెట్లో ఏటా రూ.50 లక్షలపైనే నిధులను కేటాయిస్తున్నారు. సామర్థ్యానికి మించి కోడెలు ఉండటం వల్ల గోశాల ఇరుకుగా మారింది. మేత తినే సమయంలో జరిగే పోట్లాటలో గాయాలపాలైన కోడెలు సరైన చికిత్స అందక మృత్యువాత పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

మొక్కు సమర్పించేటువంటి భక్తులు పాలు మరవని, బక్కచిక్కిన, జెర్సీ జాతి కోడెలను ఇక్కడకు తీసుకొస్తున్నారు. వాటిని వాహనాల్లో కుక్కి తీసుకురావడం వల్ల వస్తున్నప్పుడే కోడెలు గాయాల పాలవుతున్నాయి. ఆలయ రూల్స్ ప్రకారం అనారోగ్యంతో ఉన్నవి పాలు మరవని కోడెలను సిబ్బంది తీసుకోరు. దీంతో భక్తులు వాటిని వేములవాడ ఆలయ ఆవరణలోనే వదిలేసి వెళ్తున్నారు. ఈ విషయమై ఆలయ ఈవో (కార్య నిర్వాహణా అధికారి) వినోద్‌రెడ్డిని' సంప్రదించగా గోశాలలో అదనపు సిబ్బందిని నియమించడంతోపాటు ప్రత్యేకంగా 2 పశువైద్యులతో ఒక వైద్యశాలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు.

ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం మరో 6 కోడెలు మృతి చెందినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి ప్రకటించారు. గత 5 రోజుల్లో మొత్తం 26 కోడెలు మృతి చెందాయని మరో 14 అనారోగ్యంతో ఉన్నాయని ఆయన తెలిపారు.



## 24 గంటల్లో దోపిడీ కేసును చేధించిన వేములవాడ పట్టణ పోలీసులు.

దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందుతులు అరెస్ట్ , రిమాండ్ కి తరలింపు..

9 గ్రాముల బంగారం,ఒక గ్యారెంటీ చైను, ఒక కత్తి, ఆటో, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం...

వివరాలు వెల్లడించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్..

వాయిస్ టుడే వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: %ూ%-1 బోదాసు అశోక్ %ం/శీ% రాములు, %ఖ్రవ: 33 ఎమ్రతీం, ఝర్వ%: వడ్డెర %తీ/శీ% ఎల్లంపేట, అన్నారం, మాచారెడ్డి మండలం కామారెడ్డి జిల్లా ప్రస్తుత నివాసం బాలానగర్, వేములవాడ టౌన్ .

%ూ%-2 బొమ్మిడి గణేష్ %ం/శీ% బాలయ్య, %ఖ్రవ: 25 ఎమ్రతీం, ఝర్వ: వీఖ్రఖ్రతీఅ తీ/శీ% రేకుర్తి, కొత్తపల్లి మండలం కరీంనగర్ జిల్లా ప్రస్తుత నివాసం జాతర గ్రౌండ్, వేములవాడ టౌన్ .

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ఈనాయత్ నగర్ గ్రామం కమ్మర్పల్లి మండలం నిజామాబాద్ జిల్లాకు చెందిన బడవత్ తిమ్మి ఝ/శీ మనోహర్ అనే మహిళ తేదీ 01-06-2025 రోజున వేములవాడ దైవదర్శనానికి రాత్రి సుమారు 7:30 గంటలకు రాగా, తిప్పాపూర్ బస్టాండ్ ముందు ఆటో స్టాండ్ వద్ద ఒక వ్యక్తి నిలబడి ఆమెను మీ బంధువులు గుడి వద్ద ఉన్నారని నాకు తెలుసని మిమ్మల్ని గుడి వద్దకు తీసుకు వెళ్తానని మాయమాటలతో నమ్మించి ఆమెను తన ఆటోలో ఎక్కించుకొని వేములవాడలోని చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ్మ టెంపుల్ ప్రాంతానికి తీసుకువెళ్లి, అక్కడ ఎవరు లేని సమయంలో ఆమెను కత్తి తో బెదిరించి ఆమె మెడలో నుండి బంగారు ఆభరణాలైన 3 గ్రాముల పుస్తెలు,4 గ్రాముల చెవి కమ్మలు,2 గ్రాముల మాటీలు మరియు ఒక గ్యారెంటెడ్ చైను మరియు పరుసులో ఉన్న నగదు డబ్బులు సుమారు 3000 రూపాయలు ఆమె నుండి దోపిడీ చేసుకొని పారిపోగా,తేదీ 03-06-2025 రోజున బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా తేదీ 04.06.2025 రోజున సంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడు అయిన బోదాసు అశోక్ %తీ/శీ% ఎల్లంపేట, కామారెడ్డి అనునతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి దోపిడి చేసిన బంగారు ఆభరణాలను కొన్ని తనవద్ద ఉంచుకొని మిగతావి తన స్నేహితుడు అయిన బొమ్మిడి గణేష్ వద్ద దాచి పెట్టినానని తెలుపగా ఇద్దరు వ్యక్తులను ఈ రోజు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3 గ్రాముల పుస్తెలు,4 గ్రాముల చెవి కమ్మలు, 2 గ్రాముల మాటీలు,ఒక రోల్డ్ గోల్డ్ చైన్, ఒక కత్తి, రెండు సెల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది తెలిపారు.

నిందితుడు అయిన బోదాసు అశోక్ R/o ఎల్లంపేట, కామారెడ్డి గతంలో కూడా Ela Surendar s/o Devaiah, age: 45 years, Caste: SC-Madiga, r/o Thornal(v) of Siddipet Mandal & Dist అను అతనిని కూడా నమ్మించి తిప్పాపూర్ బస్ స్టాండ్ వద్ద నుండి ఏటీఎం కు వెళ్ళి వస్తానని అతని బజాజ్ పల్సర్ బండి ని కూడా దొంగిలించినాడు. నిందితులను 24 గంటలలో పట్టుకున్న వేములవాడ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,హెడ్ కానిస్టేబుల్ లత,కానిస్టేబుల్ లు గోపాల్, సమీయుద్దీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## వెదురు బొంగులు పాత ఇనుము సమానులు వేలం

**ఐటిడిఏ పిఓ బి రాహుల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 4బీ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఏ భద్రాచలంకు చెందిన హెచ్ ఎన్ టి సి నర్సరీ గరిమెళ్ళ పాడు, ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ, చుంచుపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు గల వెదురు బొంగులు (సుమారు 98 పొదలు) పాత ఇనుప తుక్కు (సుమారు 500 కేజీలు) వేలం వేయుటకు నిర్ధారించడమైనదని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉత్సాహవంతులు ఎవరైనా ధారావతు సొమ్ము 3000 రూపాయలు చెల్లించి ఈనెల 10వ తేదీన ఉదయం 10:30 గంటలకు హెచ్ ఎన్ టి సి నర్సరీ గరిమెళ్ళపాడు నందు వేలం పాటలో పాల్గొనవలెనని ఆయన కోరుచూ, వేలం రద్దు చేయుటకు లేదా తిరిగి ప్రారంభం చేయుట పూర్తి అధికారం ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలంకలదని ఆయన సూచించారు.

## సిపిఎం సీనియర్ నాయకులు మృతి



కోదాడ , జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ పట్టణ సిపిఎం సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ , సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనుచరులు, కృష్ణ సాగరపు రామారావు (80) గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై బుధవారం కోదాడ లో ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయన వృత్తి పట్ల, కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, గాలి శ్రీనివాస్, సన్నీరు మురళి కస్తూరి రాములు, జగన్మోహన్రావు ,ఆవుల రామారావు, కోటా శ్రీనివాస్ ,సిపిఎం సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు, ఎం ముత్యాలు, ఏనుగుల వీరాంజనేయులు, పొన్నం ఏసయ్య, అలవా ల రామారావు, వాసు,దాసరి శ్రీనివాస్, కె.వి నారాయణ, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, నివాళులర్పించారు. గురువారం కోదాడలో 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.




## ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో అవసరం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-04వాయిస్ టుడే: ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో అవసరమని పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. విద్యార్థులను సెల్ ఫోన్ లకు అతుక్కు పోకుండా క్రీడలు దోహదపడతాయన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి క్రీడలను విద్యార్థుల బంగారు భవిష్యతుకు పునాదులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ శ్రవణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో వ్యయసాయ శాస్త్ర వేత్తలు

**బొల్లికుంటలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 04: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలోని రైతు వేదికలో బుధవారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, వరంగల్ వ్యవసాయ కళాశాల, డా. ఉమారెడ్డి, ఏడీ డా. ఎ వెంకట్ రెడ్డిలు వ్యవసాయ శాఖ సమన్వయంతో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా ఎమ్. యూది, విస్తరణ సంచాలకులు హాజరై మాట్లాడుతూ రైతులు తమ భూమిలో మట్టి పరీక్ష చేయించుకొని దానికి తగ్గట్టుగా రసాయన ఎరువులను వాడుకోవాలని సూచించారు.

పురుగు మందులను సిఫారసు మేరకే వాడాలని, నీటిని వృధా చేయకుండా పంటకు అవసరమైనప్పుడే నీరు అందించాలని తెలిపారు. కలుపు యాజమాన్యం సరైన సమయంలో రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన తరువాత రసీదులను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. అంతే కాకుండా పంట వైవిధ్యం దాని ఉపయోగాల గురించి వివరించారు. పప్పు దినుసులను ప్రభుత్వం చాలా వరకు దిగుమతులు చేనుకుంటుంది. కాబట్టి మనమే ఈ పంటల యొక్క విస్తీర్ణం పెంచుకోవాలని తద్వారా పంట మార్పిడి కూడా జరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. డా.ఆర్. ఉమారెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగం తగ్గించుకోవాలని, పంటకు తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు వెయ్యాలని, రసాయన మందులను అవసరం మేరకే వినియోగించాలని అన్నారు. డా. ఎ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులను కాపాడుకోవాలని, చెట్లను బాగా పెంచాలని, లేదంటే రాబోయే కాలంలో జరిగే విపత్తుల గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ పరిశోధన స్థానంలో లభించే వరి, కంది పంటల రకాలను కూడా రైతులకు ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎన్ రవిందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాల గురించి, జిలుగ విత్తనాల లభ్యత, నేరుగా వరిని వెదజల్లే పద్ధతి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డి. అశ్వని, కె మానస, వ్యవసాయ కళాశాల విద్యార్థులు నందిని, నేహ, అంజలి, మేహరునినా, మండల విస్తరణ అధికారి ఎన్. సత్య ప్రకాష్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, వైస్ చైర్మన్ సోల్తి భూమాత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్ఐ రామ్ చందర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశం



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 4: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ భూభారతి చట్టం రెవెన్యూ సదస్సు లో వృద్ధ రైతుపై ఏఎస్సై రామ్ చందర్ చేసిన చర్య పై మంత్రి సీతక్క జిల్లా ఎస్పీని ఆరా తీశారు, ఆరా తీసి వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు.దీంతో ఈ ఘటనపై విచారించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సంఘటన పూర్తివివరాలు తెలుసుకుని ,ఏ.ఎస్ఐ రామ్ చందర్ ను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు. బాసర జోన్ డీఐజీ ఏఎస్ఐ నీ సస్పెండ్ చేయటం జరిగింది.వెంటనే జిల్లా లోని అందరి పోలీస్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది తో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇలాంటి చర్యను ఎట్టి పరిస్థితులల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలపై ఎప్పటికప్పుడు మమేకమవుతూ ప్రజల పట్ల చాలా వినయంగా ఉండాలని,ప్రజలకు ఎట్లాంటి సమస్యలు రాకుండా చూడాలని ఒకవేళ సమస్యలు వచ్చినా వాటిని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి వారి సూచనల మేరకు తగిన చర్య తీసుకోవాలని తెలిపారు.

**క్రమశిక్షణ రహిత చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల పోలీసు అధికారులతో మాట్లాడుతూ ఖానాపూర్ మండలం లోని పాత ఎల్లపూర్ ఘటన పై ఆరా తీశారు, జిల్లాలో ఇంకెప్పుడు ఇలాంటీ ఘటనలు చోటు చేసుకోకూడదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా క్రమశిక్షణ రహిత చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు మొదట్నుంచి జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్మల్ పోలీసు అంటే మీ పోలీసు అనే నినాదాన్ని తెర మీదకు తీసుకు వచ్చారు అంటే పోలీసు అనే వ్యక్తి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.అట్లాంటిది ఈరోజు ఈ ఘటన జరగడం చాలా బాధాకరం అని వ్యక్తపరిచారు,జిల్లాలో పోలీసులు ఎక్కడ కూడా ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయొద్దని, ప్రజల పట్ల చాలా స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి పట్ల ఎంతో వినయంగా ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉండాలన్నారు, జిల్లాలో ఇంకెప్పుడు కూడా ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని పోలీసు అధికారులను హెచ్చరించారు.




## స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు ప్రజలు సహకరించాలి!

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-04 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పూసాల పద్నాలుగవ వార్డులలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్ పరిశీలించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 04 రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం మంత్రి సురేఖ భద్రకాళి దేవస్థానంలో పలు శంకుస్థాపనలు చేశారు. వేద పాఠశాల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వేద పండితుల కోసం నూతనంగా నిర్మించ తలపెట్టిన వేద పాఠశాల కోసం కోటి ముప్పాయి లక్షల రూపాయలతో మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వేద పాఠశాల పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగితే ఇక్కడి నుంచే చాలామందిని చదివించి దేవాలయాల్లోకి పురోహితులుగా, పండితులుగా పంపే అవకాశం ఉంటుందన్నారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధి విషయంలో మాడ విధులకు రూ. 10 కోట్లు కూడా(%ఖఖణాా%) నుంచి, ఎస్ డి ఎఫ్, 20,కోట్లు ఇచ్చినట్టు వివరించారు. దాదాపు రూ. 30 కోట్లతో మాడ వీధులు, రాజగోపురాలకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. భక్తుల రద్దీ పెరుగుతున్న విషయంలో తొక్కిసలాట కాకుండా ఉండాలని ఈ సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. దేవాదాయ భూములను ఎవరైనా ఆక్రమించుకుంటే ఖాళీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కాగా, భద్రకాళి టెంపుల్ కి గత 11 సంవత్సరాలుగా దేవాలయానికి కమిటీ లేదని మంత్రి చెప్పారు. అయితే, ఆ కమిటీని త్వరలోనే వేయబోతున్నామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ గుర్తు చేశారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం బాలుడు మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జున్.04 జడ్చర్ల : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఓ బాలుడి ప్రాణాలను బలిగొంది. సైకిల్ తొక్కుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కి తగిలి విద్యుత్ షాక్ తో బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం.జడ్చర్ల మున్సిపాలిటీలోని మూడో వార్డులో గల సరస్వతి నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్క రాఘవేందర్ ఇద్దరు కుమారులు సైకిల్ పై సరదాగా సైకిల్ తొక్కుతూ వెళ్తున్న క్రమంలో సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు పార్కు పక్కనే రోడ్డు మీద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో శ్రేయాన్స్ అనే (10)బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గమనించిన కాలనీవాసులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో అప్పటికే శ్రేయాన్స్ మృతి చెంది ఉండడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఆడుతూ పాడుతూ సరదాగా ఉండే బాలుడు ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్ కు గురి కావడంతో కాలనీవాసులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో కాలనీలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఎన్నో రోజులుగా విద్యుత్ వైర్లు తేలి ప్రమాదకరంగా మారాయని, పలుమార్లు జంతువులు మూగ జీవాలు కూడా విద్యుత్ షాక్ కారణంగా చనిపోయాయని, సంబంధిత విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని, దీంతో స్థానిక ఎమ్మెల్యేకు కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు తెలిపారు. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద కంచె ఏర్పాటుకు తానే డబ్బులు సమకూరుస్తానని కంచె ఏర్పాటుకు పనులు చేయాల్సిందిగా విద్యుత్ అధికారులకు మృతుడి తండ్రి అయిన బొక్క రాఘవేందర్ అనేక మార్లు కోరిన కూడా విద్యుత్ అధికారులు స్పందించలేదని, తన మాట విని విద్యుత్ అధికారులు కంచె ఏర్పాటుకు ముందుకు వచ్చి ఉంటే నేడు తన కుమారుడు తమకు దక్కేవాడని తండ్రి బొక్క రాఘవేందర్ కాలనీవాసులతో చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నేడు షాక్ కు గురై బాలుడు మృతి చెందాడని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఘటనపై జడ్చర్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## భూ భారత్ సమస్యలపై రైతులకు అవగాహన సందస్సు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్.04 (జడ్చర్ల )నవాబుపేట్ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం-2025ను తీసుకువచ్చిందని,మండల తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఆయన మండల పరిధిలోని కారూర్ గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండల పరిధిలోని ప్రతి రెవిన్యూ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తామని,రైతులు తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారికి వారి సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.కారూర్ లో5,ఇప్పటూర్ లో11దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్ శ్రీనివాస్, మండల రెవెన్యూ అధికార సిబ్బంది ,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన భీమ్ భరత్



చేవెళ్ల... జూన్ 4(వాయిస్ టుడే)మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది, వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు . ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు.

ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి, కుమ్మరి వెంకటేష్ మాజీ సర్పంచులు సత్యనారాయణ, వీరభద్ర స్వామి,మాడి వెంకట్ రెడ్డి కరణ్ కుమార్,ఎంపీటీసీలు, ఇందిరమ్మ కమిటీ మెంబర్మాణిక్ రెడ్డి, విజేందర్గణేష్, కెయాదయ్య, సర్దార్ నగర్ మార్గం కమిటీ మెంబర్ బాలకృష్ణారెడ్డి జైపాల్ రెడ్డి విలేజ్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి శ్రీపాల్ రెడ్డి నర్సింగ్ రావు నియోజిన్ ఈరన్నపేట్ నాగరాజు బిక్షపతి శ్రీనివాస్ రెడ్డి అశోక్ నాగిరెడ్డి గూడా గ్రామ కమిటీ అధ్యక్షులు విజయరాజ్. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు......



## భూ సమస్యలు పరిష్కరించాటానికే రెవిన్యూ సదస్సులు

### రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

సూర్యాపేట, జూన్ 4(వాయిస్ టుడే ప్రతినిధి): భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం మేళ్లచెర్వు మండలం రేవూరు, హుజూర్నగర్ టౌన్ హాల్ లో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయి లో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.భూభారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొనిరాగా ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా , రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు.అట్టి ధరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. రేవూరు, మేళచెర్వు గ్రామంలోని రేషన్ దుకాణాలు తనిఖీ చేసి ప్రజలు ఇబ్బందిపడకుండా సన్నబియ్యం పంపిణి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. తదుపరి మేళ్లచెరువు లోని శ్రీనివాస సాయి శివయ్య రైస్ మిల్లుని, అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి,ఆర్ ఐ లు సుశీల, మోషీన్ బాబా, జానకిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**ఎల్లారెడ్డిపేట మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో**

## తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: కాంగ్రెస్ పార్టీ ఏదైతే రైతులు పండించిన సన్న రకాల వరి ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి. మరి ఇప్పటి వరకు కేంద్రం ఇచ్చే కనీస మద్దతు ధర 2300 రైతుల ఖాతాలో జమ కావడం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ చెప్పిన బోనస్ డబ్బులు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో పడకపోవడం పట్ల రైతులు అయోమయంలో ఉన్నారు ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయిన ఇప్పటివరకు సన్నాలకు మద్దతు ధర ఇవ్వకపోవడం పట్ల మరి రైతులు సన్నం రకం వరి ధాన్యం వేయాల వద్దనే అయోమయంలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మాయ మాటలు చెప్పి ధాన్యానికి 500 బోనస్ అని చెప్పి తర్వాత మాట మార్చి సన్నాలకు బోనస్ అని చెప్పి ఆ సన్నాల కూడా నెల రోజులు దాటుతున్న ఇంతవరకు రైతుల ఖాతాలో బోనస్ పడలేదు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంది నరేష్, వంగల రాజిరెడ్డి ఆంజనేయులు, బాలగౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, మల్లారపు మహేష్, బాలకిషన్ గౌడ్, నరసయ్య చరణ్, మల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### - ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-04 వాయిస్ టుడే: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపునకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత సుల్తానాబాద్ మండలానికి చేరుకోగా ఎంఈఓ రాజయ్య జండా ఊపి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడాల్సిన అవసరం తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచితంగా అందిస్తుందన్నారు. ఫీజుల భారం లేని ఆంగ్ల మాధ్యమంలో బోధన, డిజిటల్ క్లాసులు, ఉచిత ఆరోగ్య పరీక్షలు అత్యున్నత విద్యా అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు కార్పొరేట్ ఉచ్చులో పడి నష్టపోవద్దని ఒత్తిడితో కూడిన విద్య వల్ల పిల్లల మానసిక ఎదుగుదలలో లోపాలు వస్తాయని పిల్లల భవిష్యత్తును ఆలోచించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడిలోనే మీ పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యు టిఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కాంపల్లి లక్ష్మణ్, సంఘం సభ్యులు జె విష్ణు, టీ ప్రణయ్ జీ వెంకటేష్, రామ్మోహన్ జయ ప్రశాంత్, కెవిపిఎస్ కార్యదర్శి అశోక్, శ్రావణ్, పూర్వ విద్యార్థులు కవ్వంపల్లి దినేష్, కార్తీక్, ఉపాధ్యాయులు దర్శనాల రామచంద్రం గుండా రమేష్ లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 5 జూన్ 2025



## రైతుమిత్ర ఫెర్టిలైజర్స్ - ఫెస్టిసైడ్స్ - సీడ్స్ ప్రారంభం

ఖమ్మం రూరల్ జూన్ 4 వాయిస్ టుడే : ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ నందు రైతుమిత్ర ఫెర్టిలైజర్స్ - ఫెస్టిసైడ్స్ సీడ్స్ నూతన షాప్ ప్రారంభించిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అనంతరం వారిని శాలువాతో సత్కరించిన షాప్ నిర్వహకులు నక్కని మురళీ ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, మందులు సరసమైన ధరలకే రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్,న్యూ లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య, ఊరుకొండ రాజు, మార్తి వీరయ్య, గడ్డం శ్రీనివాస్ గౌడ్,బట్టు బసవయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ

### ఇచ్చిన మాట నిలుపుకున్న ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, వాయిస్ టుడే: ఇచ్చిన వాగ్దానం ప్రకారం రోడ్డును మంజూరు చేసి తన మాట నిలుపుకున్నారు పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. గత రంజాన్ పండుగ రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈద్గాను సందర్శించిన సందర్భంగా వచ్చే బక్రీద్ లోపు మీకు సీసీ రోడ్డు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నామినేషన్ వర్క్ కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మాట ఇచ్చి నిలుపుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి స్థానిక కార్పొరేటర్ మరియు స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తబ్బు, షేక్ బిలాల్ ఖురేషి, సయ్యద్ ఆసిఫ్, ఇస్మాయిల్, స్థానిక కాలనీ పెద్దలు హెలెన్ టాయ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 04 : హరిత యోగ శిబిరం ఆధ్వర్యంలో ములుగు రోడ్ లోని స్వయంకృషి మహిళా వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రముఖ యోగ గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తూ తన దగ్గర యోగా నేర్చుకుంటున్న యోగసాధకుల కుటుంబాలలో ఏ శుభకార్యమైన వారిని ప్రోత్సహించి ఇలాంటి అనాథ ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గోపాలపురం కి చెందిన ఎం ఆర్ సి బి చైర్మన్ ముత్యాల సుజాత మల్లికార్జున్ కూతురు చిద్రుపి జన్మదిన సందర్భంగా అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పురోహితులు నాగిళ్ల వేణు శర్మ అయ్యగారు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**-దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య డిమాండ్**



జనగామ, జూన్ 04: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..

జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.

విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.

### సన్నాహక కమిటీ ఏర్పాటు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు.నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్ (జనంసాక్షి), గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు), కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం (టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్యర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



కాజీపేట, వాయిస్ టుడే: మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కాజీపేట లోని దర్గా కాజీపేట ఇందిరమ్మ కాలనీలో జరిగింది. కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దర్గా కాజీపేట ఇందిరమ్మ కాలనీకి చెందిన మాలోత్ శోభన్ బాబు కూలి పని చేసేవాడు. వచ్చిన కూలీ డబ్బులతో ప్రతిరోజూ మధ్యం త్రాగుతూ భానిస అయ్యాడు. గత కొద్దిరోజులుగా కూలీకి వెళ్లకుండా మద్యం తాగడం కోసం ఇంట్లో వాళ్లను ఇబ్బందులకు గురిచేస్తున్న సందర్భంలో ఎవరూ డబ్బులు ఇవ్వడపోయేసరికి మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి అందరం కలిసి డాబా పై పడుకోగా బుధవారం ఉదయం లేచి చూసేసరికి శోభన్ లేకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు కిందికి వెళ్లి ఇంట్లో చూడగా వెనక గదిలో ఉరివేసుకొని ఉండగా చుట్టుపక్కల వారిని కేకలు వేసి పిలవగా వారు వచ్చి తలుపులు బద్దలు కొట్టి వెళ్లి చూడగా అప్పటికే శోభన్ చనిపోయి ఉన్నాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎం తరలించి పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్టు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## రెండు కార్లను ఢీకొట్టిన లారీ

### యువతి మృతి, ఏడుగురికి గాయాలు

చౌటుప్పల్ గ్రామీణం: అతివేగంతో ఓ లారీ ముందున్న రెండు కార్లను ఢీకొట్టడంతో ఓ యువతి మృతి చెందగా, మరో ఏడుగురు వ్యక్తులు గాయపడిన ఘటన చౌటుప్పల్ శివారులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. చౌటుప్పల్‌లోని ఓ వెంచర్ ముందు జాతీయ రహదారిపై విజయవాడ మార్గంలో ఇద్దరు డ్రైవర్లు లారీలను నిలిపి వాగ్వాదం చేసుకుంటున్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుంచి ఆల్టో కారు, ఇండికా కారు ఒకదాని వెనుక ఒకటి వస్తున్నాయి. ముందు లారీలు ఆగిపోవడంతో కార్లు నిలిచిపోగా.. విజయవాడకు ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ఇండికా కారును ఢీ కొట్టింది. ఇండికా కారు ఆల్టో కారును ఢీకొని పక్కకు పోగా.. ఆ తర్వాత ఆల్టో కారును మళ్లీ లారీ ఢీకొట్టింది. ఆల్టో కారు ముందు, వెనుక లారీలను బలంగా ఢీకొనడంతో కారులో వెనుక సీట్లో కూర్చున్న నరిశెట్టి శ్రావణి(29) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. నాగోల్‌కు చెందిన ఆల్టో కారు డ్రైవర్ మితలేశ్, ఖమ్మంకు చెందిన శ్రీనివాసరావు, ఇండికా కారులో ప్రయాణిస్తున్న కట్టంగూరు మండలం గార్లబావిగూడెంకు చెందిన యాదగిరి(35), రేణుక(30) దంపతులు, వారి పిల్లలు వేణుతేజ(14), ధరణి(13), మణిభార్గవ్(13) గాయపడ్డారు. క్షతగాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీనివాసరావు చేయి విరగడంతో హైదరాబాద్‌కు తరలించారు. మృతురాలు శ్రావణి హైదరాబాద్ బోయిన్‌పల్లి, సుచిత్ర, బ్యాంకు కాలనీ వాసి. శ్రావణి హైదరాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పని చేస్తుంది. లింగోజిగూడెంలోని ఓ పరిశ్రమలో పని చేసే ఉద్యోగులకు తమ లేఅవుట్‌లోని ప్లాట్ల గురించి వివరించేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ తెలిపారు.



## ఆసుపత్రిలో ఇన్‌ఛార్జి వైద్యులెవరు?

### అదనపు కలెక్టర్ శ్రీజ

తిరుమలాయపాలెం: ప్రధాన వైద్యురాలు సెలవులో ఉంటే ఇన్‌ఛార్జి బాధ్యత ఎవరికి అప్పగించారని అదనపు కలెక్టర్ శ్రీజ ప్రశ్నించారు. తిరుమలాయపాలెం పీహెచ్‌సీ, సీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. కేటాయించిన భవనంలో ఉండకుండా సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎందుకు ఉన్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామాల్లో పర్యటించాలని, కేటాయించిన భవనంలోనే విధులు నిర్వర్తించాలని పీహెచ్‌సీ వైద్యురాలు హారికను ఆదేశించారు. సీహెచ్‌సీలో వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. ప్రధాన వైద్యురాలు కృపా ఉషశ్రీ సెలవులో ఉన్నారని, ఇద్దరు ఎంఎస్‌లు గైర్హాజరైనా సంతకాలు చేసినట్లు గుర్తించారు. మిగిలిన వైద్యులు సమాధానం చెప్పేందుకు ప్రయత్నించగా రూ.లక్షలు వేతనాలు తీసుకుంటూ, చిన్నపిల్లల ఆటలాడుతున్నారా? అని మండిపడ్డారు. ఇన్‌ఛార్జి బాధ్యత ఎవరికి అప్పగించారని అడగ్గా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. రక్తపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ పర్యటన విషయం తెలుసుకున్న డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్‌గౌడ్ సామాజిక ఆసుపత్రికి వచ్చారు. ఇన్‌ఛార్జి వైద్యులెవరూ లేకపోవటంతో విధుల్లో ఉన్న డా.అమర్‌నాథ్‌కు బాధ్యతలప్పగించారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు టీవీవీపీ పరిధిలో వైద్యులు డా.బి.శ్రీనివాసరావు, డా.సూరజ్‌కిరణ్, సీనియర్ అసిస్టెంట్ విజయమ్మ, రక్త పరీక్ష కేంద్రం ఇన్‌ఛార్జి వీరయ్యకు మెమోలు జారీ చేసినట్లు ఆయన వివరించారు.

## కారు బీభత్సం.. ఒకరి మృతి

కోదాడ గ్రామీణం: జాతీయ రహదారి 65పై కారు సృష్టించిన బీభత్సానికి ఒకరు మృతి చెందగా, మరో కారు కాలువలోకి దూసుకుపోయిన ఘటన మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని పల్నాడు జిల్లా కారంపుడి మండల కేంద్రానికి చెందిన నారోజు రాఘవాచారి(35) నల్లబండగూడెం వద్ద నిర్మిస్తున్న పై వంతెన పనులకు సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ కోదాడలో నివాసం ఉంటున్నాడు. రోజూలాగే పనులు ముగించుకున్న అతడు కోదాడకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి మొదటగా ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. అనంతరం రహదారి పక్కన పార్క్ చేసిన మరో కారును ఢీకొట్టడంతో అది పక్కనే ఉన్న చిన్న కాలువలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న రాఘవాచారికి తీవ్రగాయాలై మృతిచెందాడు. మరణోత్తర పరీక్షల నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలువలోకి దూసుకువెళ్లిన కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం: పొంగులేటి

కూసుమంచి, ఖమ్మం: ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన 348 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. తహసీల్దారు రవికుమార్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెన్నెపూసల సీతారాములు, సీడీసీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. గత ఏడాది కూసుమంచికి జూనియర్ కళాశాలను మంజూరు చేయించారు. భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఆర్డీఓ నర్సింహారావు, డీఐఈఓ రవికుమార్, ఎంఈఓ వీరస్వామి, ప్రధానాచార్యుడు, నాయకులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట, ఖమ్మం గ్రామీణ మండలంలోని దారేడు, మద్దివారిగూడెం, తీర్థాలలో రహదారుల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, తహసీల్దారు రాంప్రసాద్, డీఎల్‌పీఓ రాంబాబు, మాజీ ఎమ్మెల్సీబాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మద్ది మల్లారెడ్డి, వెంకటరెడ్డి, బోడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.